'రొనో ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను ఆపాలి '



నవతెలంగాణ- మహమ్మదాబాద్

రొనో ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను ఆపాలని దేశాయిపల్లి గ్రామస్తులు అన్నారు. మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామం శివారులో నిర్మిస్తున్న"రొనో ఫార్మా కంపెనీ" నిర్మాణ పనులను ఆపాలని దేశాయిపల్లి గ్రామస్తులు మంగళవారం జిల్లా కలెక్టర్ జి రవినాయక్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఫార్మా కంపెనీ ద్వారా ఈ కంపెనీ చుట్టూ పక్కల పంట పొలాలు, పశువులకు,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింలు, కృష్ణయ్య, నాగరాజు, ఎండి పాషా,వెంకటేష్, అంజిలయ్య, వెంకటయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 15 మార్చి 2023

నేడు మైనార్టీలకు ఇంటర్వ్యూలు

మిడ్జిల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో, మైనార్టీ కార్పొరేషన్ నుండి మైనార్టీ నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్న వారికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మైనార్టీ నిరుద్యోగులకు బుధవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిడ్జిల్, 11 గంటలకు గ్రామీణ వికాస బ్యాంకు మిడ్జిల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జడ్చర్ల, బ్యాంకుల పరిధిలోని ఆయా గ్రామాల చెందిన, మైనార్టీ నిరుద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న ఫారం, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

నేటినుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- పరీక్షల నిర్వహణకు ఏర్పాటు పూర్తి
- హాజరు కానున్న 70 వేల మంది విద్యార్థులు...

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ లో 133 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. అందులో 712 మంది మొదటి సంవత్సరం కాగా 691 మంది రెండో సంవత్సరం పరీక్షలు రాస్తున్నారు. ఇక్కడ 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లాలో 12,945 మంది విద్యార్థులు పరీక్షలు ,నారాయణపేట గద్వాల జిల్లాలో కలిపి 25 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా,అందులో 16 ప్రైవేట్ కళాశాలల్లో, 16 ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశారు,అన్ని సెంటర్లలో సీసీ కెమెరాలు, ఇతర ఏర్పాట్లను పూర్తి చేశామని,ప్రైవేట్ కళాశాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినారు. జిల్లాలో మొత్తం 20 వేల 224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఇప్పటివరకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని విద్యార్థులు నేరుగా ఇంటర్మీడియట్ వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందన్నారు. అందువల్ల విద్యార్థులకు ఏర్పాట్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి.విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వచ్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు ఎక్కడైనా యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వనట్లయితే విద్యార్థులకు సమస్య రాకుండా



ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు నేరుగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకుగాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పోలీసు, రెవెన్యూ అధికారులు పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఎక్కువ మంది గుమీ కూడకుండా చర్యలు తీసుకోవాలి. జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలి. సీసీటీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షల నిమిత్తమై రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిందని తెలిపారు. 040-24601010 లేదా 40- 24655027 నంబర్లతో కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా ఉంటుందని తెలిపారు.ఏప్రిల్ 4 వరకు ఇది పనిచేస్తుందని, స్టేట్ కంట్రోల్ రూమ్ లాగానే జిల్లా స్థాయిలో కూడా మినీ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అయన తెలిపారు. ఇదే కాక

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అధికారులు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి రక్షణ ఏర్పాటను చేశారు. ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తొమ్మిది గంటలకు మించితే పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.అయితే పరీక్ష కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థి సంఘాలు విమర్శించారు.

ఇటీవలే "టేలిమానస" అనే హెల్ప్ లైన్ ను కూడా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. "టెలి మానస" హెల్ప్ లైన్ నెంబర్ 14416 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని పెర్కొన్నారు.

పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలు కరువు

పరీక్షల నిర్వహణ ఏర్పాటను పూర్తి చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. పరీక్షా కేంద్రాల దగ్గర ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ఆరోగ్యాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం

- రేవంత్ రెడ్డి యాత్రకు అపూర్వ ఆదరణ
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎస్.వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో మంగళవారం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. అనంతరం నాయకులు గడపగడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసుగుచెందారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో 'మహబూబ్నగర్ తోపాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన పాద యాత్రకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, నాయకులు సాయిబాబా, సిరాజ్ ఖాద్రీ, మల్లు నర్సింహారెడ్డి, కంచిమి లక్ష్మణ్ , రాఘవేందర్ రాజు, సుబాష్ ఖత్రి, అజ్మత్అలీ, జగదీష్, శ్రీనివాస్ గౌడ్, అవెజ్, అషు, పీర్ సాధిక్, చావూష్, అబ్దుల్ హక్, బాలస్వామి, అయిబకర్, ఫహీం , అలీం, నాగరాజు, వెంకటలక్ష్మి, సుజాత, తాహెర్, మల్లేష్ పాల్గొన్నారు.

రేపు సత్య హరిచంద్ర నాటకం

మిడ్జిల్ : సత్య హరిచంద్ర పూర్తి నాటకం మండలంలోని వాడియల్ గ్రామంలో ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు ,నిర్వాహకులు బిక్షపతి, శంకర్ ,ఒక ప్రకటనలో తెలిపారు. శారద లలిత కళా పరిషత్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు

నవతెలంగాణ - బాలానగర్



మహబూబ్‌నగర్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ రవి నాయక్, సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ నరసింహంను బాలా నగర్ ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత జగన్నాథ్ డైరెక్టర్లు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ మండల మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్,ఉమ్మడి బాలానగర్ మండల ఏ ఎం సి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి ,డైరెక్టర్ లు సభవాట్ కిషన్ నాయక్, మనోహర్ రెడ్డి,శ్రీశైలం, కాగుల నర్సింలు, యాదవ్, కిష్టారం మల్లేష్ గౌడ్,కేతావత్ రాములు, బోయ శ్రీనివాసులు, గోర కృష్ణయ్య గౌడ్, దాచాని మోహన్ రెడ్డి, జటావత్ శంకర్ ఉన్నారు.

కరాటే బెల్ట్స్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో అగస్య విద్యాలయలో బెల్ట్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులు అందరూ కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొని మైథిలి, సౌమ్య, పావని, మనోజ్ ,మనీష్ అనే విద్యార్థులు అత్యుతమ ప్రతిభ కనబరిచారు. అనంతరం గ్రీన్ బెల్ట్ సర్టిఫికేట్ అందుకున్నారు. అదేవిధంగా ఇంకా కొందరు విద్యార్థులు యెల్లో బెల్ట్ ,సర్టిఫికేట్ పొందారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కరాటే చీఫ్ ఎగ్జామినర్ శ్రీ ఇలియాజ్ టీన్ సిద్దిక్, కరాటే మాస్టర్ మొహ్మద్ గ్యాస్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

సమగ్ర రహదారి భద్రత ప్రణాళికను తయారు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారుల తోపాటు ,ఆర్ అండ్ బి, పంచాయతీ రహదారులు ఉన్నాయని, వీటిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో నిర్వహించిన రహదారి భద్రత జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో అలాంటి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డి ఎం హెచ్ ఓ కృష్ణ ను ఆదేశించారు.ముందుగా జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాన్స్పోర్ట్ ,పోలీస్ ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ,గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల పై అధ్యయనం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్ళేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పటల్లను ఎంపిక చేయాలని, అదేవిధంగా అంబులెన్సులు, ట్రామా కేంద్రాలపై ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రహదారుల పై ప్రమాదాలు సంభవించకుండా తీసుకునే చర్యలలో భాగంగా శాశ్వత చర్యలు చేపట్టాలని,అప్పటివరకు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు తాత్కాలిక ప్రణాళిక కూడా రూపొందించాలని జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లను, ఇతర ఇంజనీర్లను ఆదేశించారు. ఇకపై జిల్లా స్థాయి టాస్కోర్స్ సమావేశాన్ని క్షేత్రస్థాయిలోనే సందర్శించిన తర్వాత అక్కడే నిర్వహిస్తామన్నారు.



రహదారులపై జరిగే ప్రమాదాలు, రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో 44వ జాతీయ రహదారితో పాటు, 67వ నంబర్ జాతీయ రహదారి ,167 జాతీయ రహదారు లు ఉన్నాయని, అంతేకాక 2 రాష్ట్ర రహదారులు ఉన్నాయని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న 25 ప్రదేశాలను గుర్తించడం జరిగిందని గుర్తుచేశారు. ఇవన్నీ ఎక్కువగా 44వ జాతీయ రహదారిపై ఉన్నాయని తెలిపారు.మహబూబ్ నగర్ పట్టణ పరిధిలో కూడా జీబ్రా క్రాసింగ్ లేకపోవడం ఎక్కువ యూటర్న్ లు ఉండడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని వెల్లడించారు. సమావేశంలో అదనపు ఎస్పి రాములు, రోడ్ ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ దుర్గ ప్రమీల ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, ఆర్ అండ్ బి ఈ ఈ స్వామి, పంచాయతీరాజ్ ఈ ఈ నరేందర్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, భూతప్పూర్, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్లు నూరుల నజీబ్, మహమ్మద్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్ రమేష్ తదితరులు హాజరయ్యారు.

క్రషర్ మిషన్లతో పరిషాన్

- క్రషర్ మిషన్ల నుంచి కంకర రాళ్లు వస్తున్నవైనం
- పల్లె రోడ్ల నుంచి వెళుతున్నా. భారీ వాహనాలు
- పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పలు క్రషర్ మిషన్ల నుంచి కంకర రాళ్ల తీసుకు వెళుతున్న భారీ వాహనాలతో బాలానగర్ పెద్దరేవెల్లి రోడ్డు పగిలి పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు పడుతున్నారని తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్ వచ్చిన జిల్లా కలెక్టర్ రవి నాయక్ కొంతమంది రైతులు బాలానగర్ లో ఫిర్యాదు చేశారు. చేసిన నేటికీ స్పందన లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పెద్ద రేవల్లి గ్రామస్తులు ,ప్రయాణికులు తెలిపారు. ఇటీవల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది రమణ రెడ్డి. నరసింహారెడ్డి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని వారు తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భారీ క్రషర్ మిషన్లు ఉన్నప్పటికీ ఇక్కడి నుండి హైదరాబాద్. బెంగళూరు. మహబూబ్‌నగర్ పలు ప్రాంతాలకు కంకర రాళ్ళను ఓవర్లోడుతో తరలిస్తున్నప్పటికీ దుమ్ముదులికి వాయు కాలుష్యానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని బాలా నగర్, గౌతాపూర్, బోడ జానంపేట, అప్పాజీపల్లి ,పెద్ద రేవెల్లి, చిన్న రేవెల్లి, మోదంపల్లి, తిరు మలగిరి, పలు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఓవర్ లోడ్ వెళుతున్న వాహనాలను సీజ్ చేయాలని వాహనదారులు తెలిపారు.


వ్యవస్థ మూలాల పరిశీలకుడు కారల్ మార్క్స్ : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచ మానవ మలుపుల గతిని మార్చే క్యాపిటల్ గ్రంథ రచన కోసం కారల్ మార్క్స్ జీవితాన్ని త్యాగం చేశారని,వ్యవస్థ మూలాలు పరిశీలకుడు 'కారల్ మార్క్స్ లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కార్లు మార్క్స్ 14వ వర్ధంతిని నిర్వహించారు. పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ అధ్యక్షత వహించక పార్టీ కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు ఆర్.రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్నోళ్లు లేనోళ్లు అన్న ఈ వ్యవస్థ మూలాలు కనుక్కొని పరిష్కారం చూపేందుకు కారల్ మార్క్స్ జీవితాంతం అనేక రూపాలలో విధాలుగా అధ్యయనం చేశారన్నారు. విద్యార్థి దశ నుండి యుక్త వయసులో చదువుకొని విధానంలో అన్ని విభాగాలను చదివిన గొప్ప మేధావి కారమార్క్స్ అని గుర్తు చేశారు. పేదరికానికి గల కారణాలను అన్వేషించి ప్రపంచానికి పరిష్కారం చూపించిన గొప్ప మేధావి ఆయన కోనియాడారు. కార్ల్ మార్క్స్ రచించిన గ్రంధాన్ని చాలా దేశాలు అనుసరించి మార్పు చూపించాలన్నారు. అందులో రష్యా, బ్రెజిల్, లూయా, చైనా లాంటి దేశాలు నిలబడ్డాయని తెలిపారు. భారతదేశంలో ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిస్టు గ్రంధాన్ని అన్వయించుకొని రాజకీయ ఎత్తుగడలు చేస్తూ పోరాటాలు నడిపేమని అందులో పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర లాంటి రాష్ట్రాలలో ప్రజలకు కష్టాంతంగా ఫలితాన్ని అందించే పాలన చేశామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని ప్రచారం చేసిన సందర్భంలోని ప్రపంచ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని వారు అన్నారు. పరిష్కారం కోసం ఆ పెట్టుబడుదారులే కారులు మార్క్స్ రచించిన క్యాపిటల్ గ్రంధాన్ని చదవవలసిన రోజులు వచ్చాయని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు యుక్త వయసు యువత ఎక్కువగా గ్రంధాన్ని చదువుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో పరిష్కారం చూపించే ఏకైక మార్గం మార్క్స రచించిన గ్రంథమే అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శులు వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, ఎర్రన్న, కార్తీక్ ,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : అమ్మాపూర్ లో క్వారీనిలిపి వేసేవరకు పోరాటం నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. మంగళవారం చిన్న చింతకుంటా మండల అమ్మాపూర్ గ్రామంలో కురుమూర్తి స్వామి గుడి పెద్ద తిప్ప గుట్టకు తొవ్వుతున్న క్వారీ ని నిలిపి వేయాలని తెలిపారు. రైతులు చేస్తున్న దీక్ష శిబిరంలో ప్రపంచం మేధావి కారల్ మార్క్స్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా కారల్ మార్క్స్ చిత్ర పటానికి కడియాల మోహన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచావ్యాప్తంగా దాస్ క్యాపిటల్ రచించి కమ్యూనిజం స్థాపనకు జీవం పోశారన్నారు. అమ్మాపూర్ రైతుల పోరాటం విజయం సాధించె వరకు పోరాటం చేస్తామన్నారు. రైతులకు న్యాయం జరగక పోతే ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రవీందర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ జగన్, ఉపాధ్యక్షులు హన్మంతు, సహాయ కార్యదర్శి భగవంతు, నాయకులు జి రాజు కురుమూర్తి, అండలు శివ్వానియాల, ఖాదర్, రైతులు మైబస్, అంజి, వెంకటేష్ ,రేణుక, సంతమ్మ, మానేమ్మ ,సరిక, దాసు పాల్గొన్నారు



ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మొన్న వెల్దండ నిన్న రాచూరు నేడు కడ్తాల్ మండలం సలార్ పూర్ గ్రామంలో ఉప్పల చారటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉప్పల డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో 268 మంది రోగులకు జనరల్, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మూడు మండల కేంద్రాలలో 3000 మందికి పైగా ఉచిత వైద్యం అందించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు.వైద్య శిబిరం అనంతరం సలార్ పూర్ గ్రామంలో పర్యటిస్తూ నిరుపేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శంకర్ గ్రామ పెద్దల కోరిక వరకు 5 నిరుపేద కుటుంబాలకు పూర్తి ఇండ్లు నిర్మిస్తానని చెప్పారు. 15 అసంపూర్తి ఇండ్లకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయ సహకరం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి శంకర్, ఉప సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, నర్సింహ్మా రవి, శాంతి, శ్రీశైలం, పంతు తావుర్య బాబా శంకర్, జగన్ శ్రీను, రాజు మోహన్ ,మల్లేష్ ,శ్రీశైలం, సూర్య ,లక్ష్మ పప్పాయా ఫకీర వగ్గు మహేష్, కృష్ణ, తిరుపతి, సాయి ,శేఖర్ ,రమేష్ వెంకటేష్, మిత్రమండలి కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.



ధైర్యంగా పరీక్షలు రాయండి : మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



వనపర్తి : పరీక్షలంటే భయపడవద్దని, ధైర్యంగా పరీక్షలు రాయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఇంటర్ విద్యార్థులకు సూచించారు. నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశ్నాపత్రం చూడగానే భయపడకూడదని, సహచర విద్యార్థులతో మన చదువును అస్సలు పోల్చుకోవద్దని పేర్కొన్నారు. అర్ధరాత్రి వరకు చదవడం అస్సలు మంచిది కాదని, వేకువజామున చదివితేనే ఎక్కువగా జ్ఞపకం ఉంటుందని సూచించారు. పాఠాలను బట్టీ పట్టడం కాకుండా కాన్సెప్ట్‌లనుఅర్థం చేసుకోవాలని, ఏకాగ్రతను దెబ్బతీసే విషయాలను దూరంగా ఉండాలని పేర్కొన్నారు. చదువుకునేటప్పుడు సెల్‌ఫోన్లు, టీవీలు స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. పరీక్షకు వెళ్లే ముందు హాల్‌టికెట్ ఉందో లేదో సరిచూసుకుని, ఖచ్చితంగా తీసుకెళ్లాలన్నారు. పరీక్షకు కావాల్సిన పెన్నులు, ప్యాడ్‌లు, పెన్సిల్, రబ్బర్ ముందురోజు సిద్ధం చేసుకోవాలన్నారు. కేంద్రాలకు కనీసం అరగంట ముందైనా వెళ్లి, హాల్‌టికెట్ నంబర్లు చూసుకోవాలని తెలిపారు. వేసవి కాలం దష్ట్యా అందరూ ఉదయమే టిఫిన్ తిని, వాటర్ బాటిల్‌ను వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్‌ను, ప్రశ్నాపత్రాలను ముందుగానే సరిచూసుకుని, హాల్ టికెట్ నంబరు వేసిన తర్వాత పరీక్ష రాయాలన్నారు.

కనిమెట్టలో చలివేంద్రం ప్రారంభం



కొత్తకోట : మండలంలోని కనిమెట్ట గ్రామ నేషనల్ హైవే 44 వ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ 44వ జాతీయ రహదారి పక్కన చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగశేఖర్ రెడ్డి,ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, సర్పంచ్ గాదం రాణి పరమేష్, ఉపసర్పంచ్ నాగమ్మ కోటేశ్వర రెడ్డి, బాబు, మహిళలు పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది 'కారల్‌మార్క్స్'

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ - వనపర్తి

ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి శాస్త్రీయంగా విశ్లేషించ గలిగిన ఆచరణీయమైన గొప్ప మానవతావాది కారల్‌మార్క్స్ అని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మార్క్స్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి విషయాన్ని హేతుబద్ధమైన విశ్లేషణతో శాస్త్రీయమైన పరిష్కారం చూపగలిగిన ఒకే ఒక వ్యక్తి కారల్ మార్క్స్ అని, అవే ఆయన్ని ప్రపంచంలో మిలీనియం మేధావిగా నిలబెట్టాయని అన్నారు. తాను చెప్పాలనుకున్న రాయాల నుకున్న అంశాన్ని విస్తారమైన సమాచారాన్ని సేకరించి తర్కబద్ధంగా సమాచారాన్ని విశ్లేషించిన తర్వాతే పరిష్కార మార్గాలు చూపారని చెప్పారు.సమస్యకు అత్యంత శాస్త్రీయ మైన పరిష్కారం చూపడంలో ఆయనకు ఆయనే సాటి అని మార్క్స్ గురించి చెప్పారు. ఆయన రచించిన పెట్టుబడి గ్రంథం దేశానికి పెట్టుబడి వ్యవస్థకి ఎంతో ఉపయో గపడిందన్నారు. సమాచార సేకరణలో మార్క్సు కు ఎవరూ సాటి లేరన్నారు. గతి తార్కిక పద్ధతి, వస్తు గత పరిశీలన పద్ధతి, దాస్ క్యాపిటల్, కమ్యూనిస్టు మేనిఫెస్టో వంటివెన్నో ఆయన రచించారన్నారు.వాటి ద్వారానే సమాజ గమనాన్ని అంచనా వేయగలిగాడన్నారు. అర్థశాస్త్రంలో ఆయన ఆవిష్కరణలు బూర్జువా ఆర్థికవేత్తలు కూడా ఊహించలేకపోయారన్నారు. ఆయన విశ్లేషణలో రాగద్వేషాలకు తావుండేది కాదని, కత్తికంటే పదునైన విమర్శలు చేయగలిగాడని చెప్పారు. మనిషి ఆలోచనలు భవిష్యత్తులో వచ్చే సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలకు పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు.సమస్త మానవాళి విముక్తి చెందాలని ఆయన ఆకాంక్షించారన్నారు. ఎదుటివారిని దోపిడీ చేయడం అమానవీయ ప్రవ త్తి అని, కార్మికులతో పాటు పెట్టు బడిదారులు కూడా విముక్తి పొందాలని కోరారని గుర్తు చేశా రు. ప్రతి వ్యక్తి తన అభీష్టానికి విరుద్ధంగా జీవించే పరిస్థితి ఉండకూడదని, కులం, అంటరానితనం ఉండకూడదని కారల్ మార్క్స్ తన గ్రంథంలో స్పష్టం చేశారన్నారు. ఏ విధమైన ఆటంకాలు ఒత్తిడి లేకుండా మనిషి తన కోరుకున్న విధంగా జీవించగలిగే సమాజాన్ని ఆవిష్కరించారని చెప్పారు. దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించడం ద్వారానే అహింసా పూరితసమాజం నెలకొంటుందని మార్క్స్ పేర్కొన్నాడన్నారు. ఆయన చూపిన మార్గంలో అడుగులు ముం దుకు వేయడం ద్వారానే ఆయనకు నివాళులర్పించి నట్లు అవుతుందని చెప్పారు. మార్క్స్ ఆలోచనలు విస్తత స్థాయి లో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచం ఒక కొత్త వెలుగు కోసం ఎదురుచూస్తున్నదని ఆ వెలుగుకు సంబంధించి మార్క్స్ అందించిన సందేశాన్ని ప్రతి కమ్యూని స్టు ముందుకు తీసుకెళ్లాలని అదే ప్రధాన కర్తవ్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యకర్తలు రాజ శేఖర్, మహేష్ రామకృష్ణ బాబు, శివలీల, రాము పాల్గొన్నారు.



దోపిడీ లేని సమాజం కోసం పోరాడుదాం : సీపీఐ

కార్ల్ మార్క్స్ సామ్యవాద సిద్ధాంత స్ఫూర్తితోనే దోపిడీ లేని సమాజం కోసం పోరాడదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. కళావతమ్మ జే. రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తిలోని సీపీఐ కార్యాలయంలో సోషలిస్ట్ విప్లవకారుడు, ఆర్థికవేత్త , సామాజికవేత్త, జర్నలిస్టు కార్ల్ మార్క్స్ 140వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంత వరకు శ్రమజీవుల గుండెల్లో మార్క్స్ జీవించే ఉంటారన్నారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో రచిం చారని, దాస్ కాపిటల్ ప్రపంచ ప్రసిద్ధి గాంచిందన్నారు. ఆయన సిద్ధాంతం అజరామరమని దోపిడీ ఉన్నంత వరకు ఆదరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలరాజు గోక వంశీ ప్రసాద్ విజయ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూలు చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వనపర్తి : ఆస్తి పన్ను సకాలంలో వసూలు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మునిసిపాలిటీ సమీక్ష సమావేశం ఐడీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు టీకేఎలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మిగిలిన ల్యాండ్ సైట్లు ఒక్కో వార్డుకు గుర్తించబడిన జాబితా అందజేయాలన్నారు. ఆస్తి, నీటి పన్నులతో పాటు వాణిజ్య లైసెన్సులు, షాప్ అద్దెలు సకాలంలో వసూలు చేయాలన్నారు. హరితహారం, నర్సరీ తయారీ నివేదికలు పంపాలని సూచిం చారు. కొనసాగుతున్న పనులలో జంతు సంరక్షణ కేంద్రం, ఎఫ్ ఎస్‌టీ పి, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి కొనసాగుతున్న ఇతర పనుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా వార్డులలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్యాంకర్ల ద్వారా అవసరమైన చోట తాగు నీరు సరఫరా చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్సు ఈ నెలాఖరు వరకు వసూలు చేయాలని,బడ్జెట్ తయారు చేయడానికి ఈనెల 25లోపు సమావేశం ఏర్పాటు చేసుకుని బడ్జెట్ రూపొందించా లన్నారు. ఎన్జీవోలతో మాట్లాడి చలి వేంద్రాలు ఏర్పాటు వేసవిలో మొక్కలు ఎండకుండా నీరు పట్టించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ వెంకటేష్



ఆత్మకూరు : కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీ.వెంకటేశ్,వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింత మండలంలోని కొంకన్ వానిపల్లిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయాలన్నారు. బీజేపీఅధికారం వస్తే ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. వివిధ దేశాలలో కార్పొరేట్ పరిశ్రమలు దాచుకున్న నల్లధనాన్ని వెలికి తీసి పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ, రైల్వే, అంతరిక్షం దేశ అంతర్గత వ్యవహారాలను సైతం ప్రైవేటీకరిస్తూ విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి ఆర్. ఎన్ .రమేష్, మొగిలన్న ,సతీష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో



పెబ్బేరు : పెబ్బేరులో ప్రతి శనివారం జరిగే సంత స్థలం వేణుగోపాల స్వామి ఆలయం పేరిట ఉందని దాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందాం అని ఆలయ భూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా , ర్యాలీ నిర్వహించి సుభాష్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు అభివృద్ధికి ఆదాయ వనరుగా ఉన్న శనివారం జరిగే సంత స్థలం ఎండోమెంట్ భూమి 30 ఎకరాల 19 గుంటలు ఉందని పేర్కొన్నారు. దాదాపు నలభైఏళ్లకు పైగా అక్కడ సంతలో క్రయవిక్రయాలు జరుగుతున్నాయని అన్నారు. పెబ్బేరు పురపాలక పట్టణం సంత వేలం ద్వారా కోట్ల ఆదాయంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వందల కుటుంబాలు సంతతో జీవనోపాధి పొందుతున్నారన్నారు. అలాంటి స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని దాన్ని అందరూ ఐక్యమత్యంతో అడ్డుకోవాలని కోరారు. దీన్ని అడ్డుకోవడానికి పట్టణంలోని ప్రతిఒక్కరూ తరలి రావాలన్నారు.ఎండోమెంట్ స్థలాన్ని సంత పేరిట పెబ్బేరు మున్సిపాలిటీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ఆలయ భూమిని పరిరక్షించే క్రమంలో ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులతో పాటు ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన మహిళా దినోత్సవ వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మున్సిపాలిటీలో మహిళలకు వంట పనిపై పోటీలు, ముగ్గుల పోటీలు, గోరింటాకు పోటీలు,కుర్చీలాటతో పాటు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హైమవతి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు మంజులత, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కవితా రాణి, బాలికల స్కూల్ హాస్టల్ వార్డెన్ సుజాత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆసియా బేగం, ఎస్బీఐ బ్యాంక్ అకౌంటెంట్ వెంకట సులోచనలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ మాట్లాడారు. మార్చి 8న ఐక్యరాజ్యసమితి 1909లో ప్రపంచ మహిళా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మీ బంగారయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, చింతలపల్లి సంధ్యా రవీందర్‌రెడ్డి, నారాయణమ్మ సబిరెడ్డి వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని శ్రీను,తాహెసీన్ వహీద్ అలీ, మున్సిపల్ మేనేజర్ రవీందర్ తో పాటు ఆర్పీలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

నవ తెలంగాణ - వనపర్తి

నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా చేశారు. మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్రికుంట పాల కేంద్రం నుంచి ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు.క్యాటగిరీలుగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని, ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి దళిత బంధు వర్తింప జేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని, స్థలమున్న వారికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకష్ణ, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశు, జిల్లా ఉపాధ్యక్షులు హనీఫ్, జిల్లా నాయకులు లక్ష్మన్న, నారాయణ, దాసు, రాజు, రామచంద్రయ్య, చెన్నమ్మ, నాగమ్మ,సీఐటీయూ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాల అందజేత

వనపర్తి : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. ప్రతి జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్లో ఐపీ బేస్‌డ్ లైవ్ వెబ్ కాస్టింగ్ విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం తన చాంబర్‌లో ప్రశంసా పత్రాలను అందజేశారు. వెబ్ కాస్టింగ్ నోడల్ ఆఫీసర్‌గా ఎన్నికైన ఈడీఎం వనపర్తి జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్లో లైవ్ వెబ్ క్యాస్ట్ వాలంటీర్‌గా ఎన్నికైన ఆపరేటర్లకు, కోఆర్డినేటర్‌కు, నోడల్ ఆఫీసర్‌కు సిబ్బందికి ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు.

పోలీస్ వ్యవస్థతో నేర రహిత సమాజం : ఎస్పీ

కొత్తకోట : ప్రజా పోలీస్ వ్యవస్థతో నేర రహిత సమాజం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. చట్టాలు, నేరాల పై ప్రజలకూ అవగాహన కలిగి ఉండాలన్నారు. నేరుగా ప్రజలతో మమేకం కావడానికి గ్రామాలకే వచ్చామని అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో జిల్లా పోలీస్ బృందం ప్రజలతో మమేకం అయ్యారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆధ్వర్యంలో ప్రజలతో తమ ఊరి సమస్యలు ను అడిగి తెలుసుకున్నారు.ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేశారు. గ్రామం హైవే కు పక్కన ఉండటంతో హైవే క్రాసింగ్ చేయడంపై, సిసి కెమెరాలపై, గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక ఎస్ఐకి ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంచెల అమే సూచనలు ఇచ్చారు. సైబర్ క్రైమ్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్య ఉంటే నేరుగా తనను ఆయిన డిఎస్పీ సీఐలను నేరుగా నిర్భయంగా కలువొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంపిపి గుంత మౌనిక, కనిమెట్ట సర్పంచ్ బాదం రాణి, డీఎస్పీ ఆనంద్, కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, కనిమేట్ట గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి ,గ్రామ మహిళ అధ్యక్షురాలు మంజులత లతో పాటు పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుడి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్‌కుమార్

ఆత్మకూరు : గ్రామపంచాయతీ కార్మికుడు కొంగరి బాబు ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత వహించాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.అరుణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదుట్ల కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బా ధిత కుటుం బానికి రూ.10 లక్షలు అందించి ఆదుకోవాలన్నారు. ఇంట్లో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టపగలు మధ్యాహ్నం రెండు గంట లకు కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ కొంగర బాబుకు గత నాలుగు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కుటుంబాన్ని నడపలేని పరి స్థితులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశా రు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది కార్మిక వర్గానికి కొంగరి బాబు ఆత్మహత్య కన్నీరు పెట్టించిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 12,741 గ్రామ పంచా యతీల్లో పనిచేస్తున్న 50 వేల మందికి నెలకు రూ.400 కోట్లు కేటాయిస్తే ప్రతినెల 5న జీతాలు చెల్లించవచ్చని అన్నారు. గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైంద న్నారు. కార్మికుల కష్టాలను తీర్చాలని ఈ నెల 8న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు, నాలు గు నెల లుగా కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రతి కార్మికుడికి ఆరోగ్య కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొంగరి బాబు ఆత్మహత్యతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆకాంక్షించారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని లేనిచో భవిష్యత్‌లో పోరాటాలకు సిద్ధం అని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) హెచ్చరించారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

వనపర్తి : ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానంపై చర్చించి అమలు చేయాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాట్లాడారు. వాల్మీకిబోయల జాతి పుట్టకతోనే గిరిజనులని, రామాయణం గ్రంథకర్త వాల్మీకి మహర్షి చరిత్రను స్కూల్ పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకి బోయలను ఎస్టీలుగా తొలగించి అణిచివేశారని, ఆదికవి మహర్షి రామాయణం గంథకర్త వాల్మీకి జయంతిని జాతీయ సెలవు పండుగ దినంగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసేలా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పార్లమెంట్లో ప్రసంగించాలని కోరారు. 1956కు ముందు వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలోనే ఉన్నామన్నారు. రాజకీయ కారణాలతో మమ్ములను గిరిజనుల జాబితాల నుంచి తొలగించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో మినహా భారతదేశంలోని 94 శాతం రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్టీ లేదా ఎస్సీ జాబితాలలో ఉన్నారని చెప్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే బీసీలుగా నమోదు చేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలన్నారు. 2016లో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సమగ్రమైన నివేదితను అందించాలని డాక్టర్ చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ తర్వాత చెల్లప్ప కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వాల్మీకి బోయల జీవన విధానం స్థితిగతులను పరిశీలించి ఎస్టీలుగా గుర్తించాలని సూచించినట్లు తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్ధరించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2017లో అసెంబ్లీలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ బిల్ నెం 6/2017ను తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని, కానీ కేంద్రం బిల్లును పెండింగ్‌లో పెట్టిందన్నారు. మోడీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టి ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుసిరెడ్డి స్వామి, గోవర్ధన్ నాయుడు, రామచందర్ నాయుడు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



పాదపూజతో పరవశించిన మణిగిల్ల

- గ్రామంలో పండుగ వాతావరణం
- అక్షర దీక్ష ముగింపు వేడుకలు

పెద్దమందడి : సాధారణంగా బోనాల పండుగ రోజు ఒక గ్రామంలో మహిళలందరూ.. తయారై ఊరేగింపుగా ఆలయానికి వెళ్లడం సర్వసాధారణం. కానీ మణిగిల్ల గ్రామంలో అక్షర దీక్ష ముగింపు కార్యక్రమానికి 120 మంది విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవాయిద్యాలతో మంగళవారం పాఠశాల ప్రాంగణానికి చేరుకోవడం ప్రత్యేకత సంతరించుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్లలో అక్షర దీక్ష 41 రోజుల ముగింపు కార్యక మంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాద పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ హాజరై మాట్లా డుతూ ప్రత్యక్ష దైవ స్వరూపాలైన తల్లిదండ్రులకు పాదపూజ చేయడం విద్యార్థుల అదృష్టం అని అన్నారు. అక్షరదీక్షలో వచ్చిన మార్పులను జీవితాంతం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ దీక్షకు విరమణ ఉండకూడదని, ఉన్నత శిఖరాలను చేరు కుని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, గ్రామానికి పేరు తీసుకు రావాలని కోరారు. పదో తరగతి విద్యార్థులందరూ 10/10 జీపీఎస్ సాధించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లల బాగోగులకై వారి జీవితంలో స్థిరపడేదాకా వెన్నంటి ఉండాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లా డుతూ తల్లిదండ్రులందరూ పిల్లల్ని వెంటబెట్టుకొని పాఠశాలకు చేరుకోవడం ఒక పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మంగళవాయిద్యాల మధ్య పాఠశాలకు ఆహ్వానించారు. అక్షర దీక్షలో తల్లిదండ్రులు తమ పిల్లలను హత్తుకొని ఆనంద భాష్పాలు రాలుస్తున్నప్పుడు, తాను కూడా ఉద్వేగానికి లోనయ్యానని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం తన అదృష్టం అని, ఒక తల్లిగా తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని స్కూల్ కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమాదేవి అభి ప్రాయపడ్డారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ పాఠశాలను మరింత ముందుకు తీసు కెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని తమ పిల్లల కోసం రూపొందించినందుకు తాము అదృష్టవంతులమని అన్నారు. అక్షర దీక్ష కార్యక్రమానికి ధన్యవాదాలు తెలి పారు. మణిగిల్లలో పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉపా ధ్యాయులు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అక్షర దీక్షతో విద్యార్థుల్లో ఏదైనా సాధిస్తామనే నమ్మకం వస్తుందని అన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసిఉపాధ్యాయ బృందాన్ని సన్మానించారు. అక్షర దీక్ష కార్యక్రమంలో ప్రతిరోజు పిడికెడు బి య్యాన్ని విద్యార్థు లందరూ సేకరించారు. వాటన్నింటినీ 150 కిలోల వరకు సేకరించి రూరల్ డెవలప్మెంట్ సొసైటీకి అందజేశారు.వీటితో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి జయ శంకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పీ. శంకర్ గౌడ్, పిరమిడ్ సొసైటీ నిర్వాహకులు సుఖేందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ,రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు శ్రీలక్ష్మి, జ్యోతి , పాఠశాల ఉపాధ్యాయ బృందం, వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ, విజయ్ కుమా ర్, సురేఖ, చంద్రకళ ,శ్రీరామ్, దివ్య ఎస్ఎంసీ చైర్మన్ పద్మజ,కార్యదర్శి కృష్ణ నాయక్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





దీక్షకు మద్దతు..



ఆత్మకూరు : ఎస్సీ కుల పత్రాలు అందించాలని మాదాసి కురువ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరచింత తాహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోమాదాసి కురుమలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్, నారా యణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి ,జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, అమర్ చింత పట్టణ అధ్యక్షుడు అరుణ్, పరమేష్, రహమతుల్లా, తులసిరాజు,హనుమంతునాయక్,నాగునాయక్‌తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూర్ : మండలంలోని బాలకిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ మండల మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిత తమ్ముడు రాములు నాయక్ ఆకస్మికంగా మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించి బాధితకుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ , వాకిటి శ్రీహరి, మండల అధ్యక్షుడు పరమేష్, అరుణ్, మహమ్మద్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 15 మార్చి 2023

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని ప్రజలు క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని మండల క్షయ వ్యాధి నిర్మూలన సూపర్వైజర్ బాలాజీ సింగ్, సీహెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంట్రావుపల్లిలో ఆరోగ్య మేళ, క్షయవ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి ఉన్న వారు, దాని లక్షణాలు ఉన్నవారు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా పొగాకు, బీడీ, సిగరెట్, మద్యం సేవించే వారికి క్షయవ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, యువకులు, వృద్దులు, స్త్రీలు వీటికి దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కాకూడదని వారు సూచించారు. ముఖ్యంగా దగ్గు, జ్వరము వంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక హెచ్‌డబ్ల్యుసీలో సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మండలంలో క్షయవ్యాధి కలిగిన వారు 8మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరూ మాత్రమే ఉన్నారనివారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, ఎంఎల్‌హెచ్‌వో మనెమ్మ, సీహెచ్‌వో శ్రీనివాసులు, ఆశావర్కర్లు రేవతి, శంకరమ్మ, ఉమాబాయి, సుమంత్, కారోబార్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వంగూరు

రైతు కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల పరిధిలోని ఉప్పల పహాడ్ గ్రామానికి చెందిన సుంకరి సైదులు వ్యవసాయ పొలంలో పల్లి చేనుని దుండగులు అంటిపెట్టిన విషయం తెలుసుకుని బాధిత రైతును మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటనష్ట పరిహారం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజునాయక్ ఉప సర్పంచ్ రామస్వామి, మాజీ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, లాలుయాదవ్, నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షుడు దేవా, పర్వతాలు, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన డబ్ల్యూహెచ్‌ఓ బృందం



నవతెలంగాణ- బిజినపల్లి

మండలంలోని వసంతపూర్‌లో పాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ మేళ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు సంపూర్ణ ఆరోగ్య సూత్రాలను వివరించారు. శిబిరంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటదాసు, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రోగులకు సంపూర్ణఆరోగ్య సూత్రాలను వివరించారు. ఆరోగ్య పరిరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వైద్య బృందం సభ్యులు రాజేశ్వర్, సుజాత, శిరీష, పద్మజ, యాదమ్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని 7వ వార్డులో గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ సురేఖ బాలగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్ కృష్ణయ్య, వార్డు సభ్యులు కొనిగారి వెంకటమ్మ, సాయిరాం, మాజీ ఉపసర్పంచ్ ఎం బాలగౌడ్, గ్రామస్తులు జీ ప్రకాష్, లక్ష్మణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూర్తి నాన్న బక్కన్న అనా రోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు గ్రామానికి వెళ్లి మృతునిభౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ మొట్టే పరమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంటే శివన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హుస్సేన్, శ్రీను, సాయిబాబు, వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చేనమోని గంగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్‌కుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జనసేన పదవ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు చందు, సాయి తేజ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో జనసేన పార్టీ కల్వకుర్తి నియోజకవర్గంలో పోటీ చేస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నితీష్ కుమార్, రాజా, శ్రీకాంత్, జగన్, మల్లేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వరంగల్ మహాధర్నకు తరలి వెళ్లిన విద్యుత్ ఉద్యోగులు

కల్వకుర్తి: విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ ఇవ్వాలని, ఆర్టిజన్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్తు ఉద్యోగ సంఘం హెచ్ 82 ఆధ్వర్యంలో వరంగల్లు విద్యుత్ కార్యాలయం ఎదుట చేపట్టిన మహాధర్నాకి కల్వకుర్తి సబ్ డివిజన్ విద్యుత్ ఉద్యో గులు ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో రామకృష్ణ, రాములు, మైబు, వేణుగోపాల్, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులున్నారు.



క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- **ఏఎస్ఐ అంజయ్య**

నవతెలంగాణ- తెలకపల్లి

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరకదారుఢ్యం సాధ్యమని స్థానిక ఏఎస్ఐ అంజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కేకే రెడ్డి పాఠశాలలో క్రీడా సమ్మేళనం పోటీలను మాజీ ఉపసర్పంచ్ ఎం బాలగౌడ్‌తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు నేర్చుకోవడంతో విద్యార్థుల్లో ఐక్యత భావం, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంతోపాటు సంపూర్ణమైన ఆరోగ్యం ఏర్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు బాస్కెట్బాల్, ఫుట్బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, పాఠశాల సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సిపల్ బాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **జిల్లా ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ**

నవతెలంగాణ- కందనూలు

ఇంటర్ పరీక్షలకు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 31 పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు. మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. 7112మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 6191 మంది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం రెండుగంటల నుంచి 5గంటల వరకు నిర్వహించే పరీక్షలకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్‌లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు రూట్ ఆఫీసర్లు లైన్స్ కార్డులు సెట్టింగ్స్ కార్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు సమయానికంటే 30 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన కోరారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ కార్డులు అందిస్తాం

- **కలెక్టర్ ఉదయ్ కుమార్**

నవ తెలంగాణ- కందనూలు

అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందిస్తామని, వివిధ కారణాలవల్ల దరఖాస్తు చేసుకొని వారికి మరొక అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూ-జేహెచ్143 జర్నలిస్టు సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా కలెక్టర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని ఇతర జిల్లాలలో ఇచ్చిన విధంగా పత్రికలు, న్యూస్ చానల్స్, ఫొటో, వీడియో జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించాలని, కమిటీ ఆమోదం లేకున్నా జారీచేసిన అక్రిడేషన్‌లను రద్దు చేయాలని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల అక్రిడేషన్‌ల విషయంలో టీయూడబ్ల్యూజే నాయకులు చర్చించారు. అనంతరం టీయూడబ్ల్యూజే -హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా వివిధ కారణాలతో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని జర్నలిస్టులు, గతంలో విద్యార్హత ఇతర ధ్రువీకరణ పత్రాలు జతపరచకుండా కార్డు రానివారు తిరిగి దరఖాస్తు చేసు కోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే- హెచ్143 రాష్ట్ర నాయకులు ఉమాశంకర్, మహమ్మద్ రావుఫ్, టీయూడబ్ల్యూజే-హెచ్143 జిల్లా గౌరవ అధ్యక్షుడు సాక్షి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, తెలం గాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శేఖర చారి, జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనా రాయణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు సాయిలు, సాగర్‌తో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫొటో, వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వీకుల ఆధ్యాత్మికతలే పండుగలు

- **మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి**
- **ముగిసిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు**

నవతెలంగాణ- తెలకపల్లి

పూర్వీకుల ఆధ్యాత్మికతలే వారికి జరిగిన మేలు, ఆచార సంప్రదాయాలు, పండుగలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న భాష మోని వంశం మత్స్యకారుల కులదైవం రేణుక ఎల్లమ్మ తల్లి ముగింపు ఉత్సవాలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక జెడ్పిటిసి సుమిత్ర గ్రామ సర్పంచ్ సురేఖ బాల గౌడ్ లతో కలిసి రేణుక ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కుల దైవం ఉంటుందని వారి ఆచార సంప్రదాయాల ప్రకారం పండుగలు చేయడం వల్ల ఆ వంశం కుటుంబాలకు బంధువులకు మేలు కలుగుతుందని అన్నారు అనంతరం మత్స్యకారులు నాగం జనార్దన్ రెడ్డిని, జెడ్పిటిసి సుమిత్ర, గ్రామ సర్పంచ్ సురేఖ బాల గౌడ్, టీచర్ పర్వతాలును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మత్స్యకారులు ప్రజలు పాల్గొన్నారు.





అన్నిదానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పది

కల్వకుర్తి: అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు అన్నారు. మంగళవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి సేవాకార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. దాదాపు 400మందికి అన్న దానం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కలిమి చేర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బహుజన రాజ్య అధికార గోడపత్రిక విడుదల

నవతెలంగాణ- తెలకపల్లి

బహుజనులకు రాజ్యాధికారం సాధనతోనే సమాజంలో సమానత్వం ఏర్పడుతుందని బీఎస్పీ మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని నెహ్రూ చౌరస్తాలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి నియోజకవర్గంలో ప్రారంభమవుతున్న బీఎస్పీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర గోడపత్రికను మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ.. డాక్టర్ ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ రాజ్యాధికార యాత్రతో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగరబోతుందని ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుల్తాన్, విష్ణువర్ధన్, బాలరాజ్, చెన్నయ్య, నాగరాజ్, శివ, కశిం, గోపాల్, మండల గ్రామ బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: మండలంలోని బావాజీపల్లి రుక్మద్దీన్ గడ్డ గ్రామాల్లో బీఎస్పీ మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన మహనీయుల ఆశయ సాధనకై ఈ నెల 18 నుంచి మండలంలో వివిధ గ్రామాల్లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాదయాత్ర నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల పరశురాములు, సుదర్శన్, బంగారయ్య, మాసన్న తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లి: తెలంగాణలో 80శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యమని మండల అధ్యక్షుడు పానుగంటి రామచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బహుజన రాజ్యాధికార యాత్ర గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, శ్రీహరి, మండల కన్వీనర్ వెంకటేష్, నరేందర్, శివ పాల్గొన్నారు.

తాడూర్: మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ బహుజన రాజ్యాధికార యాత్రవాల్ పోస్టర్లను మంగళవారం ఆ పార్టీ అధ్యక్షులు బొందల లక్ష్మణ్ విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి బరిగెల మహేష్, తాలూకా ప్రధాన కార్యదర్శి బాలు, బంగారయ్య, రాజు, సురేష్, శశ, రాకేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

తిమ్మాజీపేట: మండల కేంద్రంలోని వాల్మీకి నగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో శ్రీనివాసులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తదితరులు హాజరైతులకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలోమండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపా ధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిచారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఫ్ మండల కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా విశ్వబిందు, మండల విద్యాధికారిగా కార్తిక్ యాదవ్‌లతోపాటు 47మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ విద్యార్థినీ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజ్జి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సులోచన, మంజుల,మిన్ని, జ్యోతి, మాధవి, రమ, మిన్ని, పల్లవి, సౌదామణి, శ్రీవాణి, కరిష్మ అనిత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఎంపీపీఎస్ పర్వతాయపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలు చేపట్టి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు ఎం ఆనంద్, రాజు విద్యా కమిటీ చైర్మన్ సత్యం, అంగన్వాడీ సిబ్బంది మనెమ్మ, మాణిక్యమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..



తిమ్మాజీపేటలో..



పెంట్లవెల్లిలో..

రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలి



నవతెలంగాణ -వంగూరు

మండలంలోని ఉప్పలపహాడ్‌లో సర్వేనెంబర్ 13లోని పొలంలో సుంకరి సైదులు గౌడ్ అనే రైతు పొలం కౌలుకు తీసుకొని పల్లిపంట వేసి రాత్రి పగలు అనక కష్టపడి పంట పండిస్తే చేతికొచ్చిన పంటను దగ్ధం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పండితురావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకదగ్గర కుప్ప పోసుకొనిపల్లి యంత్రంతో పట్టడానికి సిద్ధం చేసుకున్నా, ఇదే అదును చూసుకున్నా గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి సమయంలో నిప్పు పెట్టినట్లు తెలిపారు. ఇది దుర్మార్గమైన చర్యగా భావించారు. వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వం తరపున 10 లక్షల నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, ఉపసర్పంచ్ జనార్దన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివశంకర్, గ్రామ నాయ కులు అరవింద్‌రెడ్డి, బాలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన మిద్దెల నరసమ్మఅనే మహిళ అనారోగ్యంతో అకాల మరణం చెందింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మృతురాలు మద్దెల సరసమ్మ కుటుంబానికి రూ. 5వేలను ఆర్థిక సాయం అందించమని చెప్పగా ఆయన ఆదేశాల మేరకు మంగళవా రం కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని ఉండమని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బాపనపల్లి సత్యనారాయణ, గ్రామ ఉపాధ్యక్షులు బాపనపల్లి నరసింహ, గుంటి శివయ్య, శివ, చీర్ల శివయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావా పంపిణీ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ బెంగళూరు వారి మాదాసుధన్ సాయి ట్రస్ట్ వారి సహకారంతో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా రాగిజావా పౌడర్‌ను ప్రధానోపాధ్యాయులు బలరామకృష్ణారావుకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాయసంలో వివిధ పోషక విలువలతో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్‌తో కలిపి తయారుచేసిన పౌడర్‌ను విద్యార్థులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నవ తెలంగాణ -తాడూర్

మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం అనిల్ కుమార్ మా ట్లాడుతూ.. గత ఆదివారం జడ్చర్లలో నిర్వహించిన ఓపెన్ సౌత్ ఇండియా కరాటే పోటీల్లో జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. కటాస్ విభా గంలో నవ్య శ్రీ సిల్వర్ మెడల్, పవిత్ర బ్రౌన్స్ మెడల్, వైష్ణవి బ్రౌన్స్ మెడల్, మేఘన సిల్వర్ మెడల్, సోయాబ్ బ్రాన్స్ మెడల్, అరవింద్ సిల్వర్ మెడల్ సాధించారు. యాదమ్మ, మాజీ సర్పంచ్ గడ్డం మశన్న, పాఠశాల మాజీ స్కూల్ చైర్మన్ గడ్డం బంగారయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సీతారాము నాయక్, మాస్టర్ వెంకటస్వామి, ప్రసాదు, సాంబశివుడు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

కల్వకుర్తి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కల్వకుర్తి పట్టణంలో ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో మొత్తం 354 ఓట్లకు గాను 329 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ నాయ కులు పోలింగ్ బూత్ ఎదుట శిబిరం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కారం కావాలంటే యుటిఎఫ్ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -కందనూలు

ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువగా అయినవి కావున ప్రభుత్వ వైద్యా ధికారులు గుండెపోటుకు సంబంధించిన విషయాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని -టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో సమావేశంఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పది రోజుల్లో ఏడు మంది యువకులు హార్ట్ ఎటాక్‌తో ఉన్నచోటే కుప్పకూలారని అన్నారు. ఒక్క రోజుల్లో ఐదుగురు మృతిచెందారు. అందరూ 30 ఏళ్లలోపు వాళ్లేపైగా వాళ్ల బాడీ చాలా ఫిట్నెస్‌గా ఉన్నవాళ్లు ఒకరు నడుస్తూ ఒకరు జిమ్ము ఎక్సైజ్ చేస్తూ మరొకరు డ్యాన్స్ చేస్తూ ఇలా తెలంగాణలో పదిరోజుల్లోనే చాలామంది గుండెపోటుతో మృతిచెందరాని అన్నారు. వైద్య సిబ్బంది గుండెపోటుపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కొన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో సమయానికి వైద్యం అందక కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. దానిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుండెపోటును ప్రమాదంగా పరిగణించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి 30 లక్షలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ సహాయక కార్యదర్శి, జిల్లా మాజీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ జాఫర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ పాల్గొన్నారు.

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ- ధరూర్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల మార్చి 15 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలోని 13పరీక్ష కేంద్రాలకు 13చీఫ్ సూపరింటెండెంట్స్, 13డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 1సిట్టింగ్ స్క్వాడ్, 1ఫ్లైయింగ్ స్క్వాడ్ నియమించారు. నేటి నుంచి పబ్లిక్‌పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 9,228 విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో మొదటిసంవత్సరం విద్యార్థులు 4,151 ద్వితీయసంవత్సరం విద్యార్థులు 5,077 ప్రైవేట్ విద్యార్థులు 383ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 1456రెండో సంవత్సరం విద్యార్థులు 2154 ప్రశ్నపత్రాల స్టోరేజ్‌కు పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారి ఎం. హృదయరాజు మాట్లాడుతూ.. నిబంధనలు తప్పక పాటించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుం డా ప్రశాంతంగా పరీక్షలు జరపా లని, విద్యార్థులను ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రమేష్, లింగం, బండ్ల దేవేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- సర్పంచ్ సుమంగళ



నవ తెలంగాణ -ఊట్కూర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తిప్రస్‌పల్లి సర్పంచ్ సుమంగళ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిప్రాస్‌పల్లిలో నిర్వహించిన గ్రామపంచాయతీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు చాలా లాభదాయకమన్నారు. గతంలో తిప్రాస్‌పల్లిలో మహిళా సంఘాలు పూర్తిగా నిర్వీర్యమైయ్యాయని, సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు తాను ముందుండి లబ్ధి చేకూరుస్తానని అన్నారు. ఐకేపీ తరపున ఉన్న వివిధ పథకాల గురించి మహిళలకు వివరించారు. అదేవిధంగా తిప్రస్‌పల్లిలోని అంగన్వాడీని ఆమె సందర్శించి వంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకున్నారు. అర్హులైనవారికీ అంగన్వాడీ సెంటర్ నుంచి లభించే పౌష్టికాహారం అందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష, రాము మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షలో మెరిసిన విద్యార్థులు

ఊట్కూర్: ఇటీవల నిర్వహించిన ఎనిమిదో తరగతి నేషనల్ మీన్స్ మెరిట్ స్కా లర్‌షిప్ ప్రవేశ పరీక్షలో మండలంలోని నిల్‌గుర్తిలోని ఎంపీయూపీఎస్ పా ఠశాల విద్యార్థులు ముగ్గురు అర్హత సాధించడంపై పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. విద్యార్థులు వైష్ణవి, నిర్మల, నవనీత ఎన్ఎంఎస్ఎస్ పరీక్షకు అర్హత సాధించడం సంతోషం చదగ్గ విషయమన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 12వేలు ఉపకార వేతనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- ఉండవల్లి

బడిఈడు పిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పరిధిలోని జల్లాపురం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందే పెళ్లిళ్ల చేయడం నేరమని, కూలి పనులకు పంపించి అశ్రద్ధ వహించే తల్లిదం డ్రులపై అవగాహన కల్పించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆస్మా, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -కందనూలు

స్థాయి పెంపుదల చేసిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని వైద్య కళాశాలకు అప్పగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిం చడమే కాకుండా సంబంధిత వైద్య అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థాయిపెంపు కొరకు చేపట్టిన రెనోవేషన్ పనులు ఇంకా ఎంతవరకు పెండింగ్‌లో ఉన్నాయని, అదనంగా చేయించిన పనుల బిల్లు చెల్లింపుపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలు అడిగి తెలు సుకున్నారు. రెండు లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం, ఆపరేషన్ థియేటర్లలో టైల్స్, ఇతరత్రా పనులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తిచేసి ఆస్పత్రిని వైద్య కళాశాలకు అప్పగించే విధంగా చెక్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా. రమాదేవి, జనరల్ మేనేజర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్మెంట్ డా. సుప్రియ, జనరల్ మెడిసిన్ డా. వాణి, డీసీహెచ్ఎస్ డా. రమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

16న అచ్చంపేట బంద్

అచ్చంపేట రూరల్: మన్ననూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని నిఖిత మృతిపై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ 16 అచ్చంపేట బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని అఖిలపక్ష నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని వారు తెలిపారు. విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు సహకరించి బందునుజయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా కారల్ మార్క్స్ వర్ధంతి



ధరూర్: వడ్డేపల్లి మండలంలోని కార్యాలయంలో మంగళవారం కారల్ మార్క్స్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మి చేడు కార్తీక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మా ట్లాడుతూ శతాబ్దంలో జర్మనీకి చెందిన తత్వవేత్త కార్ల్ మార్క్స్ రచించిన చాలా గ్రంథాలు ప్రపంచ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలపై రాజకీయంగా, ఆర్థికంగా చాలా ప్రభావం చూపాయన్నారు. మధు, తిమ్మప్ప, దేవన్న, వెంకటరాముడు, మద్దిలేటి, శ్రీను, రంగస్వామి, మధుసూదన్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారంకారల్ మార్క్స్ వర్ధంతిని వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కా ర్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత ఆర్థికవేత్త శాస్త్రవేత్త తత్వవేత్త రాజనీతిజ్ఞుడు మహా ఉపాధ్యాయుడు ఇలా అనేక పేర్లతో కారల్ మార్క్స్ పిలిచేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తార సింగ్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండీ సలీం, బి బాలపీర్, భాస్కర్ నాయక్, ముంతాజ్ అలీ, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ వైఫల్యంతోనే పేపర్ లీకేజ్

కందనూలు: నిరుద్యోగులు అప్పులు చేసి కోచింగ్ తీసుకొని, కష్టపడి చదువుకుంటుంటే టీఎస్పీఎస్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బంది టౌన్ ప్లానింగ్ పరీక్ష ప్రశ్నపత్రాలను అమ్ముకోవడం టీఎస్‌పీఎస్సీ వైఫల్యం వల్లనే జరిగిందని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కుంభం రామకృష్ణ గౌడ్ ఆరోపించారు. పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత 9 సంవత్సరాల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారని అన్నారు. ఇటీవల జరిగిన అన్ని ఉద్యోగ పరీక్షలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ నిరుద్యోగులతో చెలగాటం ఆడుతుందని, పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.

దళితులపై దాడులు చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పేట జిల్లా పరిధిలో దళితులపై దాడులు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో దళితులపై దాడులు అధికమైనాయని దళిత ప్రజా సంఘాలు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. అందుకు ఎస్పీ స్పందించి జిల్లా పరిధిలో దళితులపై దాడులు చేసిన అట్టి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దళితులపై దాడులు చేస్తే వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని సంబంధిత పోలీస్‌స్టేషన్ పోలీస్ అధికారులకు ఎస్పీ తెలిపారు. జిల్లాలో దళితులపై దాడులు జరిగినచో ప్రత్యక్షంగా ఎస్పీని సంప్రదించవచ్చునని దళిత ప్రజా సంఘాలకు ఎస్పీ హామీ ఇచ్చారు. దళితులపై దాడులు చేస్తే డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో అందరూ సమానమే అని ఒకరూ ఎక్కువ ఒకరు తక్కువ అని తేడా లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని ఎస్పీ సూచించారు.



మార్చి చివరి నాటికి పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-ధరూర్



జిల్లాలో ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణ పనులు, సమీకృత మార్కెట్ యార్డ్, బస్టాండ్ పనులను మార్చి చివరి వరకు పూర్తి చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాం.. బర్‌లో ఇంజనీర్ల, అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. 1.50 లక్షలతో చేపట్టిన ప్రభుత్వ బాలికల కళాశాల నిర్మాణ పనులను మార్చి నాటికి పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. ప్లాస్టిరింగ్, పెయిన్టింగ్, ఎలక్ట్రిసిటీ పనులన్నీ పూర్తిచేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఫ్లోరింగ్, ప్లాస్టిరింగ్, ఫినిషింగ్ నిర్మాణ పనులు మార్చి వరకు పూర్తిచేస్తామని అధికారులు తెలుపగా, ఎక్కువ మంది టీంలను పెట్టి మార్చి చివరి నాటికి పూర్తయ్యేవిధంగా చూడాలని తెలిపారు. అలాగే అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. గద్వాల మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ యార్డు పనులు ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వర్షపు నీటిని ఒడిసిపట్టి పురాతన బావులను పరిరక్షించుకుని భూగర్భ జలాలను పెంపొందిం చాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పురాతన బావుల పరిరక్షణలో వర్షపు నీటిని ఒడిసిపట్టి అభివృద్ధి చేయడంపై రిస్టోరేషన్ ఆఫ్ తెలంగాణ హిస్టారిక్ స్టెప్ వెల్స్ సంస్థ తరపున కల్పన రమేష్ కలెక్టర్‌కు పురాతన బావుల సంరక్షణ నీటి పరిరక్షణపై వారు తయారు చేసిన ప్రాజెక్టు వర్క్‌ను కలెక్టర్‌కు వినిపించారు. తమ సంస్థ తరపున పురాతన బావుల పరిరక్షణ సంస్కృతి, పరిరక్షణ వర్షపు నీటి ఆదా తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించి పురాతన బావుల పరిరక్షణకు వర్షపునీటి ఆదా కొరకు తగుచర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వంతో చర్చించిన్యాయంచేస్తామని కలెక్టర్ వల్లూరు క్రాంతిఅన్నారు. మంగళవారం కలెక్టర్‌లో భారత్ మాల కార్యక్రమంలో భాగంగా సూరత్ నుండి చైన్నై వరకు నిర్మిస్తున్న ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో జోగులాంబ గద్వాల జిల్లాలో భూములు కోల్పోయిన రాజోలి మండల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయా నికి చేరుకొని తమకు భూ నష్టపరిహారం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారం తక్కువగా ఉందని ఎకరాకు రూ. 50 లక్షలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. తమ భూములు వ్యవసాయం చేయడానికి రోడ్డు దాటాల్సి వస్తుందని అందుకు తగిన సౌకర్యం కల్పించాలని రైతులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ మాట్లడుతూ సంబంధిత జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, మైనింగ్ అధికారి విజయరామరాజు, మార్కెట్‌యార్డ్ అధి కారిణి పుష్పలత, ఇంటర్‌మీ డియాట్ కో -ఆర్డినేటర్ హృదయ రాజు, డీఎంహెచ్‌వో శశికళ, డిప్యూటీ డీఎం హెచ్వో సిద్ధప్ప, టీఎస్ఎంఎస్ ఐడీసీడీ ఈ రాజేష్, పీఆర్‌డీ ఈ కిరణ్, ఈ ఈ రహీం, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నరసింహులు, మున్సిపల్ సిబ్బంది, సూపరిటిన్డేంట్ ఎల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ రఫీ, సీనియర్ మరియు జూనియర్ న్యాయమూర్తులు శ్రీనివాసులు, ఉమర్ జకియా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు పనులపై వచ్చిన ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన ఉద్యోగుల సంఘం సభ్యులను న్యాయమూర్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.లక్ష్మీనారాయణ, జిల్లా ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ మదన్, సీనియర్ సూపర్డెంట్ హనుమంతు, న్యాయశాఖ సిబ్బందితోపాటు న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, నందు నామాజీ, కురుమయ్య, లక్ష్మీపతి గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



కృష్ణ: మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి రూ.15 లక్షల వ్యయంతో నిర్మించే సీసీరోడ్డు పనులకు సర్పంచ్ రాధామహదేవ్ ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి మహదేవ్, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

- తొలిమెట్టు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్

నవతెలంగాణ -బిజినేపల్లి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతోపాటు తరగతి గదికి సంబంధించిన అభ్యర్థన ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తొలిమెట్టు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని వెలుగొండ, మంగనూరు, వట్టెం బిజినపల్లి ప్రాథమిక, మరియు ఉన్నత పాఠశాలు, కేజీబీవీని రాష్ట్ర తొలిమెట్టు పర్యవేక్షణ బృందం మంగళవారం ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ ప్రక్రియను మరియు మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులలో అమలు చేస్తున్న పాఠ్య ప్రణాళిక అంశాలు బోధన పద్ధతులపై ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ మేరకు తొలిమెట్టు కార్యక్రమం పర్యవేక్షణలో భాగం గా ఒకటి, రెండు, మూడు తరగతుల బోధనలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు (ఎఫ్ ఎల్ ఎన్) రాష్ట్ర ప్రభుత్వం తొలి మెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠ్యప్రణాళికలను అందుబాటులో ఉంచుకొని తరగతి గదిలో విద్యార్థులకు బోధన పద్ధతులను తప్పనిసరిగా పాటించాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను విధిగా నిర్వహించాలని, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగుపరిచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అనంతరం బిజినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను పెంచే బోధనా పద్ధతులపై చర్చించారు. అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర రావు, రాష్ట్రస్థాయి బృందం సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, మణికంఠ, బిజినపల్లి ఎంఈఓ భాస్కర్ రెడ్డి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కి కార్మికుల వినతి

నవతెలంగాణ -కందనూలు

కోర్టులో పెండింగ్లో ఉన్న టెండర్లను రద్దుచేసి రీ టెండర్లు వేసి తక్షణమే ఆస్పత్రి కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలు అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షులు పి. సురేష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రి సందర్శనకు వచ్చిన కలెక్టర్‌ను తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో కార్మికుల కలిసి తమ గోడును వెళ్లబుచ్చారు. అనంతరం కలెక్టర్‌కి కోర్టులో పెండింగ్లో ఉన్న టెండర్లను రద్దుచేసి రీ టెండర్లు వేసి తక్షణమే ఆసుపత్రి కార్మికులకు కొత్త వేతనాలు అందించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు గత తొమ్మిది నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం ఆస్పత్రి శానిటేషన్ పేషంట్, కేర్‌సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు పెరిగిన వేతనాల అమలవుతున్నాయని కానీ జిల్లా ఆసుపత్రిలో మాత్రమే కార్మికులు వేతనాల పెంపుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 సంవత్సరంలో అప్పటి ఆసుపత్రి సామర్థ్యాన్ని కనుగుణంగా తీసుకున్న కార్మికుల తోనే నేడు వివిధ కొత్త కొత్త వార్డులతో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారని, దీంతో కార్మికులపై మోయలేని పనివారం పడి అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. టెండర్ ఎంపిక విధానంలో అధికారులు పూర్తిగా అలసత్వం వహించిన నేపథ్యంలోనే కాలయాపన జరుగుతున్నదని, రీటెండర్ ప్రకటించి సత్వరమే ఎంపికను పూర్తి చేసి కొత్త వేతనాలు అమలయ్యే విధంగా టెండర్ గైడ్లైన్స్ ప్రకారం అదనపు కార్మికులను తీసుకొని కార్మికులను పనిభారం నుండి కొంత ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఏఐటీయూసీ నాయకులు లక్ష్మీపతి ఆసుపత్రి కార్మికులు మణెమ్మ, బాలమణి, అలివేలమ్మ, రేణుక, మహేశ్వరి మన్నెమ్మ, అజ్మీర, గౌరమ్మ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.




ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవ తెలంగాణ- సర్వ

స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలోని ప్రా థమిక పాఠశాల లో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠాలను బోధించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యా యులు లక్ష్మన్న, నాగలక్ష్మి, రాజేష్, హరి శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టు : మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లోని ప్రధానోపాధ్యాయుడు ఎం నర్సింహులు ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపా ధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల ఉపాధ్యాయులు

అలంపూర్: మండల పరిధిలోని బుక్కాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌ఏ పద్మనాభశాస్త్రి, ఎం.సుజాత, పద్మ తదితరులు ఉన్నారు.





అలంపూర్‌లో..



గట్టులో..

పత్తి రైతుకు పరిహారం చెల్లించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి



నవ తెలంగాణ -ఊట్కూర్

కాలిపోయిన పత్తి రైతుకు పరిహారం చెల్లించాలని రైతుల వద్ద మిగిలిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని నిడుగుర్తిలో రైతు కుర్వ హన్మంతు పత్తి కాలిపోయిన ఘటనను సీపీఎం, రైతుసంఘం, ప్రజా కళా మండలి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం వారితో రైతు మాట్లాడుతూ.. సోమవారం రాత్రి 7.00 గంటల సమయంలో విద్యుత్ బల్బ్ వేడికి నిప్పు అంటుకొని సుమారు రూ.5 క్వింటాళ్ల పత్తి కాలిపోయినట్లు పరిశీలనకు వెళ్లిన బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్లో ధరలు లేనందున పంటను అమ్ముకొక పోవడాన్ని గమనించడం జరిగిందన్నారు. సీసీఐ వెంటనే రంగంలోకి రైతుల పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్టుబడుల దృష్ట్యా క్వింటాల్‌కు రూ. 12వేలు చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రాం రెడ్డి, నరహరి, శంకర్, రైతు సంఘం మండల నాయకుడు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ఎందుట సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చే చాలీచాలని వేతనాలను నెలనెలా ఇవ్వడం లేదని దీంతో కార్మికులు గ్రామపంచాయతీ కార్యాలయంలోనే తమ ప్రాణాలను వదులుతున్నారన్నారు. కామారెడ్డి జిల్లాలో బిబిపేటలో పంచాయతీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పంచాయతీ కార్యాలయంలోని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని నాలుగైదు నెలలపాటు వేతనాలు పెండింగ్లో ఉండడం కారణంగా గ్రామపంచాయతీ కార్మికులు ఆకలితో అలమటిస్తూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కలెక్టరేట్ కార్యాలయంలోని డిపిఓ మురళికి కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జోషి, ఆంజనేయగౌడ్, డి. శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చంద్రప్ప, బాలయ్య, ప్రసాద్, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-గట్టు

మండలంలో పరిధిలోని పెంచికలపాడులో కంటివెలుగు కార్యక్రమం మంగళవారం పెంచికల పాడు, బోయాలగుడేం గ్రామాల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 314మందిని పరిరక్షించి, 9 మందికి రీడింగ్ గ్లాసులు, 21 మందికి ఆర్డర్ గ్లాసులు పంపామని డాక్టర్‌లు తెలిపారు. డాక్టర్ తిమ్మప్ప, మసూద్, సూపర్‌వైజర్ తాయేరియా, సలమ్మ, ఈశ్వరమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మనపాడు మండల పరిధిలోని జల్లాపురంలో మంగళవారం కంట వెలుగును కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది తస్వీర్‌బేగం కంటి వెలుగు ద్వారా 130 మందికి చికిత్స చేసి అవసర మున్న వారికి కంటిఉచిత కంటిఅద్దాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కా ర్యక్ర మంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- కేవీపీస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న

నవతెలంగాణ- కందనూలు

చలో హైదరాబాద్‌లో ఈ నెల14న కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఇంద్రపార్క్ దగ్గర నిర్వహించిన కా ర్యక్రమం విజయవంతంగా జరిగిందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులను నిరసిస్తూ రాజ్యాం గం, రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకోసం కేంద్రంలో ఆరెస్సెస్ కనుసన్నల్లో గత తొమ్మి దేళ్లుగా కొనసాగుతున్న బీజేపీ పరిపాలన దళితులపై, దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లు పూర్తిగా రద్దుచేయడానికి ప్లాన్‌ప్రకారం బీజేపీ ప్రయత్ని స్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి రోజుకో సంస్థను అంగట్లో అమ్ముతు న్నట్టు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్, రాజు, కృష్ణ, బంగారయ్య, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివో ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26 అమలు చేయాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్లతో ఐకెపి వివోఏల సంఘం రాష్ట్ర కమిటీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 72 గంటల సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజ్ కుమార్ మా ట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా సెర్ప్ ఉద్యోగులుగా గుర్తిస్తానని చెప్పిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి..8 సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు ఇచ్చిన సమస్యలు పరిష్కారం చేయలేన్నారు. అదేవిధంగా ఐకెపిఓఏలకు జాబ్ కార్డులు 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 72 గంటల సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సుమతి, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో విద్యుత్ తీగల కనెక్షన్స్

అచ్చంపేట రూరల్ : పట్టణంలోని సాయినగర్ కాలనీలో కౌన్సిలర్ శ్రీమతి సుంకరి నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంభాలకు కరెంటు వైర్లు బిగించారు. కౌన్సిలర్ సుకరి నిర్మల బాలరాజ్ దగ్గర ఉండి ప నులను పరిశీలించారు. కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.